


# సరికొత్త ప్రేమకథ

## 'రాధ''

నేనొక చిన్న చిత్రగుప్తుడ్ని అంచేత నాకో చిన్న అలవాటుంది. రోజూ బుక్ సెంటర్‌కి వెళ్ళటం—కొత్తగా వచ్చిన పుస్తకాలు వాసన చూడటం—వాటితో కాలక్షేపం చెయ్యటం—అదీ ఈ మధ్యే—అంటే నేను నిరుద్యోగుల జాబితాలోకి ఎక్కినప్పటినుంచీ—అంటే ఓ మూడు నెలల్నుంచి అన్నమాట—కొత్తలో హాబీ అల్లా యిప్పుడొక డ్యూటీలా తయారయ్యింది. ఉదయం పదిగంటల కల్లా పుస్తకాల షాప్‌కి చేరుకోటం. జిలానీ మంచితనంతో షాప్‌లో ఓ మూల కుర్చీ వేసుకుని కూర్చోటం—ఆ పుస్తకాలూ, ఈ పుస్తకాలూ చూస్తూ ఓ రెండు గంటలు గడిపేయటం—పన్నెండు గంటలు కొట్టగానే యింటి ముఖం పట్టటం—యిదీ ఈ మధ్య నా దినచర్య. ఆ పుస్తకాలు చదివి నేర్చుకునే మాట దేముడెరుగును కాని—షాప్‌లో కూర్చున్నంత సేపూ చాలా మంది మనుషుల్ని చూడటం—కొందరితో పరిచయం ఏర్పడటం — కొన్నికొత్త సమస్యల్ని అవగాహన చేసుకోటం—యిదంతా కాస్త హుషారుగానే వుంది. అందుకే బుక్ సెంటర్‌కి వెళ్ళకుండా వుండలేక పోతున్నాను.

ఈ కథ కంతటికీ కారణం బుక్‌షాప్ కాబట్టి దానిగురించి ఓ రెండు ముక్కలు చెప్పటం భావ్యంగా వుంటుంది—ఈ పుస్తకాల షాప్ ఒక చౌరాస్తాలో వుంది. దగ్గరే కలక్టర్స్ ఆఫీసూ, హాస్పిటలూ, కాలేజీలు, యూనివర్సిటీ అమ్మాయిలు కాపురం వుండే హాస్టళ్ళూ—వుండటం వలన ప్రొద్దస్తమానూ బిజీగానే వుంటుంది ఆ సెంటర్. కాలేజీ కుర్రాళ్ళతో, అందమైన అమ్మాయిలతో ఆఫీసులకీ, హాస్పిటల్‌కి పోయే నవదంపతులతో చూడ ముచ్చటగా వుంటుంది అక్కడ. అందుకే ఆ షాప్‌లోంచి కదలబుద్ధి పుట్టేది కాదు. అందుకు జిలానీ కూడా అభ్యంతరం చెప్పేవాడు కాదు.

ఇలా వుండగా— ఏదో సాఫీగా సాగిపోతోంది అనుకున్న నా నిరుద్యోగపర్వంలో చిన్న పంచతంత్రం ప్రారంభమయ్యింది ఆ రోజునుంచే.

షాప్‌లోకూర్చుని ఎందుకైనా పనికొస్తుందని ఇయర్ బుక్ తీసి చదువుతున్నాను. ఇంతలో ఎవరో అమ్మాయి వచ్చిన అలికిడి అయ్యింది. తలెత్తి చూసి మళ్ళీ చదువులో నిమగ్నమయ్యాను. ''రాధ గారి నవలలేమైనా వున్నాయా''అని అడిగింది ఆ అమ్మాయి.

పులిక్కిపడటం నా వంతయ్యింది. జిలానీ నా వైపే చూసి చిన్నగా నవ్వుతున్నాడు. నేను పట్టించుకోలేదు.

**ప్రతీక్ష**

వానకోయిలు
పైకి చూస్తున్నాయి
వచ్చిన కాసిని
నీళ్ల బొట్టుల కోసం
గృధ్ర రాజములు
క్రిందికి చూస్తున్నాయి
చచ్చిన శవాల
మాంసపు గుట్టల కోసం

— జంధ్యాల వేంకటేశ్వరశాస్త్రి.

"వున్నాయండి" అంటూ పుస్తకాలు తీసుకు రావటానికి లోపలికి వెళ్ళాడు జిలానీ.

ఆ అమ్మాయిని పరీక్షగా చూశాను. వుంటాయి ఓ పదహారు పదిహేడు ఏళ్ళు— అంటే స్వీట్‌సిక్స్టీన్ అనుకోవచ్చు. అందం గురించి అంతవుపోద్ఘాతం అనవసరం. టూకీగా చెప్పేస్తే—చాలా బాగుంటుంది కాని కళ్ళ గురించి కాస్త ప్రత్యేకంగా చెప్పాల్సి వుంది. ఎందుకంటే ఆ కళ్ళల్లో ఏదో తెలియని చాలా ఆకర్షణవుంది. ఎదుటిమగాడు ఆరేళ్ళవాడైనా అరవైయేళ్ళ వాడైనా (మధ్య వయసు వాళ్ళకి కాదా యిది వర్తిస్తుంది సుమా) యిట్టే మంత్రించే చూపులవి. ఆ విశాల నేత్రాలలో చక్కని మెరుపువుంది. నిర్మలమైన చిరునవ్వుంది. చూపులు చురుకుగా వున్నా అందులో ఓ రకమైన బెదురు వుంది. అందులో అందముంది. ఆమె అందగత్తె అవ్వటానికి ఆ కళ్ళే కారణం అనిపించింది నాకు. మేలిబంగారం రంగులో లేకపోయినా చూడముచ్చటగా వుంది. ఇక మిగతా వంపుసొంపుల విషయంలో ముంతాజ్ నుయ్యనీ, మౌసమీ చటర్జీ పలువరసనీ, షర్మిలా టాగూర్ నవ్వినప్పుడు బుగ్గ మీదపడే సొట్టనీ, రేఖ పెదాల్నీ, చంద్రకళ హెయిర్ స్టయిల్‌నీ పోలి జయంతిలా బొద్దుగాముద్దుగా వుంది వచ్చిన గౌడవల్లా రోజారమణిలా అటు బాల్యానికీ యిటు యవ్వనానికీ (అన్ని రకాల వేషాలకీ) పనికివచ్చే మధ్యరకంమనిషిలా ఎర్రని పట్టులంగా మీద తెల్లని జాకెట్ వేసుకుంది. లంచెత వయసు మోస్తున్న పొంగులు వుండి వుండి వూపిరి తీస్తున్నప్పుడల్లా పుబికి వస్తున్నాయి. మొత్తంమీద ఆ జవ్వని పేరెంటోకాని కుర్రాళ్ళని వెర్రెక్కిస్తుందాలి అన్న నమ్మకం రూఢయింది ఆ రెండు నిముషాల్లోనే.

ఇంతలో ఆ అమ్మాయి 'రాధ వ్రాసిన' 'వింతమనుషులు'— 'రాజీ' అన్న నవలలు తీసుకోటం. జిలానీ బిల్ రాసివ్వటం అంతా జరిగిపోయింది.

"ఆయన వ్రాసిన పుస్తకాలు యింకేమైనా వస్తున్నాయా" అని అడిగింది.

మిగతా పుస్తకాలు వెనక్కు తీసుకు వెళ్ళి షెల్ఫ్‌లో పేరుస్తున్న నెపంతో నా వైపు చూశాడు జిలానీ. నేను చిన్నగా నవ్వి వూరుకున్నాను.

"ఈ సారి ఆయన యిక్కడికి వచ్చినప్పుడు అడుగుతానులెండి" అన్నాడు జిలానీ.

"ఏమిటీ రాధగారు యిక్కడికి వస్తుంటారా" కళ్ళింతచేసి ఆశ్చర్యంగా అడిగింది

"అప్పుడప్పుడూ వస్తుంటారు..." తెల్పేశాడు జిలానీ.

"ఈ సారి నేను యిక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడైనా రాధగారు వస్తే నాకు పరిచయం చేస్తారా - ప్లీజ్" అంది ఆ మాటలంటుంటే ఆ అమ్మాయి గొంతుక ఎంతో తియ్యగా వినిపించింది.

"అలాగేనండి" అన్నాడు జిలానీ.

"థాంక్స్—వస్తాను..." అంటూ వెళ్ళిపోయింది.

అప్పుడే వెళ్ళి పోవాలా యింకో పదినిముషాలుంటే ఏం పోయింది. అనిపించింది నాకు.

"ఎవరుజిలానీ...మీ రెగ్యులర్ కస్టమర్‌లా వుంది" వుండబట్టలేక అడిగేశాను.

"చాలా పుస్తకాలు కొంటుందండీ" జిలానీ ఏ విషయాన్నైనా అలాగే ప్రారంభిస్తుంటాడు—"కాలేజీలో చదువుతోంది...బి.ఎస్‌సి. అనుకుంటాను" అన్నాడు.

"పేరు వగైరాలు ఏమన్నా తెలుసా నీకు"

"వీళ్ళంతా బాబీ అంటుంటారండి...మరి అసలు పేరేమిటో తెలీదు"

"బాబీయా.." కాస్త నిరుత్సాహపడ్డాను— "ఎవడికి పుట్టిందయ్యా ఆ పాడు బుద్ధి... అసలు బాబీకీ ఈ పిల్లకి ఏమన్నా పోలిక లున్నాయంటావా చెప్పు..." అన్నాను విసుక్కుంటూ.

"ఏమోనండిమరి... కాలేజీ కుర్రాళ్ళంతా అలాగే పిలుస్తుంటారు" మొహమాటపడిపోయాడు జిలానీ.

"నిజానికి ఏ సినిమా యాక్టరూ ఈ పిల్లని పోలదనుకో...ఈ అమ్మాయి ఒకెత్తూ సినిమాయాక్టర్లంతా ఒకెత్తూ...ఏమంటావ్ ఈ పిల్లే ఒక సినిమా యాక్టర్‌లా వుంటే మధ్యలో హాళ్ళ పేర్లు పెట్టి పిలవటం దేనికి చెప్పు...బుద్ధిలేక పోలేను..."

నా వుపన్యాసానికి నవ్వుకున్నాడు జిలానీ.

"ఏ లక్ష్మీ అనో...వూర్వశి అనో పిలిస్తే బాగుంటుంది. ఏమంటావ్."

"నిజమేనండి..."

"అసలు ఆ అమ్మాయి పేరు ఏ హేమో... మాధవో అయ్యుంటుందని నా వూహ"

నా మాటలు పట్టించుకోకుండా- "అడుగో నండి . ఆపాడుగ్గా తెల్లగావు న్నాడుచూడండి. ఆకుర్రాడ్నే చింటూ అని పిలుస్తుంటారు కుర్రాళ్ళంతా" అన్నాడు అత్రంగాచూపిస్తూ.

ఠటుక్కున కుర్చీలోంచి లేచి రోడ్డుమీద పోతున్న కుర్రాళ్ళవైపు చూశాను.

"ఎవరు ... ఆ గాగుల్స్ పెట్టుకున్న కుర్రాడేనా..."

"బెల్‌బాటమ్ ఫాంట్ వేశాడు... క్రింద ఫోల్డింగ్ కూడా వుంది చూశారా అతనే..."

జిలానీ చెప్పిన కుర్రాడ్ని పోల్చటం ఏమంత కష్టమనిపించలేదు.

"ఎప్పుడూ మంచి స్టయిల్‌గా తయారవుతుంటాడు లేండి..." అన్నాడు తిరిగి.

"అయితే ఆ ప్రబుద్ధుడేనన్నమాట ఈ పిల్లకి పేరు పెట్టింది" అన్నాను.

"మీరు భలే కనిపెట్టేశారే అన్నట్టు చిన్నగా నవ్వి—"ఈ అమ్మాయిని అతడు ప్రేమిస్తున్నాడంట" అన్నాడు జిలానీ.

"అబ్బో! పెద్ద కథే వుందే..."

"ఈ మధ్యనే అనుకుంటాను...లవ్‌లెటర్ రాసి చేతికందిచ్చాడంట..."

"నీ కెవరు చెప్పారు..." నవ్వకుండా వుండలేకపోయాను.

"కాలేజీ కుర్రాళ్ళంతా యిక్కడికి వస్తుంటారు కదండి...వాళ్ళు అనుకుంటుంటే విన్నాను."

"ఆ అమ్మాయి ఏమందట..."

"ఇంకా రిప్లయ్(జవాబు)లేదంటండి..."

"మరి లవ్‌లెటర్ అలా చేతికందిస్తుంటే ఆ పిల్ల ఏమీ అనలేదా..."

"తీసుకుని తర్వాత చూస్తానందట..." తనకు తెలిసింది అంతవరకే అన్నట్టు నాన్చేశాడు జిలానీ.

# సరికొత్త ప్రేమ కథ

"సరిపోయింది"లని–"సరేకాని ఆ పిల్ల రోజూ యిక్కడికి వస్తుంటుందా" అని అడిగాను.

"రోజూ రాదు... కానండి అప్పుడప్పుడూ వస్తుంటుంది"జిలానీ నవ్వులో చిన్న అనుమానం వుంది.

"పోనీ.. రోజూ యిలాగే వెళ్తుంటుందా"

"కాలేజికి వెళ్ళటానికి యిక్కడికే వచ్చి బస్ ఎక్కుతుంటుంది"

"అయ్‌సీ..."చిన్న ఆలోచన తళుక్కున మెరిసింది.

ప్రతీ సాయంత్రం మేడమీద యిన్‌స్టిట్యూట్‌లో టైప్ నేర్చుకోటానికి వస్తాది" జిలానీ ఏదో చెప్తూనే వున్నాడు

ఇంతలో చక్రవర్తి వచ్చాడు. కథ అసంపూర్తిగా ఆగిపోయింది

* * *

మర్నాడు–బుక్ సెంటర్‌కి బయలుదేరాను. సరిగ్గా మెట్లెక్కుతున్న సమయంలో అంత దూరంలో ఆ అమ్మాయి కనిపించింది బస్ స్టాప్ వైపే వస్తోంది ప్రక్కన యింకో అమ్మాయి కూడా వుంది. దూరంగా కుర్రవాళ్ళ కేకలు వినిపిస్తున్నాయి

"వరేయ్ చింటూ... బాబీ వచ్చిందిరా!"

అని కొందరూ

"అప్పుడేతయారయ్యారా బాడీగార్డులు"

అని కొందరూ అరుస్తున్నారు.

అంతలో ఆ చింటూ అనే కుర్రవాడు అతని మిత్రులు కొందరూ మూకుమ్మడిగా ఆ అమ్మాయిల వెనకపడ్డారు

క్షణకాలంఆదృశ్యంచూస్తూవుండిపోయాను.

ఆ అమ్మాయి మాత్రం ఏమీ పట్టించుకోకుండా– నవ్వేస్తూ ప్రక్కన వున్న అమ్మాయితో తెగవాగేస్తోంది వాళ్ళరాకతో బస్‌స్టాప్ నిండింది చాలా గోలగా వుంది.

క్షణకాలం తర్వాత–వున్నట్టుండి ఆ అమ్మాయి బుక్‌షాప్ వైపుతిరిగి త్వర త్వరగా మెట్లెక్కింది.

నే నింకాబయటే నిలబడి వున్నాను. ఆ హఠత్పరిణామానికి నాకు తెలియకుండా నే కాస్త కంగారు పడ్డాను ఆ తర్వాత అనిపించింది. ఆ పిల్లని చూసినప్పుడల్లా ఎందుకిలా పులిక్కిపడ్తున్నానా అని ఎంతమంది అమ్మాయిలతోనో పరిచయం వుంది. ఎంతమంది తోనో రాసుకుని తిరిగిన అనుభవం వుంది. ఎంతమంది ప్రేమల్నో తృణీకరించిన కథలు గుర్తున్నాయి కాని ఈ అమ్మాయిని చూడగానే ఏదోలా అయిపోతున్నట్టుంది. ఏదో జన్మలబంధంలా ఎన్నెన్నోజన్మల అనుబంధంలా మనసును కదిలించి వేస్తోంది ఆమె రూపం.

చూడకూడదనుకుంటూనే ఆమె వైపు చూశాను. ఆశ్చర్యం! కన్నార్పకుండా నావైపే దీక్షగా చూస్తోంది ఈ సారి జడుసుకోలేదు మామూలు ధైర్యం వచ్చేసింది. పరీక్షగా చూశాను.

చటుక్కున చూపులు తిప్పుకుని జిలానీ వైపు తిరిగి–"తెల్ల కాగితాలున్నాయా" అని అడిగింది.

ఓ రకంటితో నావైపే చూస్తోందన్న విషయం గ్రహించక పోలేదు.

కాని కారణం మాత్రం వూహించలేకపోయాను

ఇలాంటి రసవత్తర ఘట్టంలో–

చింటూ, అతనిమిత్రబృందం కోతి మూకలా వచ్చి పడ్డారు బుక్‌సెంటర్ మీద

నాకు చాలా చిరాకేసింది కుర్రాళ్ళకి చూస్తే పదహారు పదిహేడు యేళ్ళుంటాయేమో? తల్లిదండ్రులు బాగా గడించిపెడ్తున్నారేమో–హిప్పీ వేషాలతో– మోడరన్ ఫేషన్స్‌తో చాలా చలాకీగా వున్నారు

వాళ్ళకి క్రింధా మీదా అనే తేడాలేదు తనపర భేదం లేదు. ఎందరినైనా తోసేస్తారు. ఎక్కడైనా గుమి గూడ్తారు

వాళ్ళమధ్య నిలబడటం సభ్యతగావుండదని అక్కడ్నుంచి దూరంగా వెళ్ళిపోయాను.

ఆ పిల్ల చూపులు మాత్రం నామీదే వున్నాయి. ఆ కుర్రాళ్ళ గొడవ పట్టించుకోకుండా నేను వెళ్ళినవైపే చూస్తోంది. ఆ విషయం నన్ను చాలా ఆశ్చర్యపరిచింది. ఆ అమ్మాయి నిజంగా నావైపే చూస్తోందా లేక మెల్లకన్ను లాంటిదేమైనా వుందా అన్న అనుమానం రాకపోలేదు. ఛత్! అంత అందమైన కళ్ళకి మెల్ల వుంటుందా ...వుండకూడదు ..ఓయ్ భగవంతుడా అలాంటి పాడు పని మాత్రం చెయ్యకు అనుకున్నాను.

ఆ అమ్మాయి బస్‌స్టాప్‌వైపు వెళ్ళింది. కోతిమూక కూడా పడింది.

నేను బుక్ సెంటర్‌లోకి వెళ్ళి కూర్చున్నాను, అక్కడ నుంచి చూస్తుంటే ఆ పిల్ల కనిపిస్తోంది. కాని నా వైపు


దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ రండి

డా. దేవర, పోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును

వివరములకు:

రా అండ్ కో ఆసుపత్రి

గౌరిగూడ నయ బస్ డిపో ఎదురుగ, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

దేహపుష్టికి
ఆరోగ్యానికి

పండిత డి గోపాలాచార్యుల వారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!

చూడటంలేదు. బస్‌కోసం ఎదురుచూస్తోంది.

బస్‌స్టాప్‌లో చోటులేక యిద్దరు కుర్రాళ్లు అక్కడే వుండిపోయారు. ఆ పిల్ల కథే చెప్పుకుంటున్నారు.

"నిజంగా బాబీకి గొప్ప డేరింగ్ కదరా" అన్నాడు ఒకడు.

"డేరింగ్ అంటే డేరింగ్ కాదురా...వెరీ బోల్డ్ గర్ల్..." అన్నాడు రెండోవాడు.

"లేకపోతే చింటూగాడు చెయ్యి అడ్డం పెట్టటం ఏమిటి-ఈ డేమ్సెల్ (కన్య) ధైర్యంగా వాడి చేతిని ప్రక్కకుతీసి వెళ్లటం ఏమిటి. మన కాలేజీ హిస్టరీలో ఎప్పుడైనా జరిగిందంటావా"

ఏదో వాడొక్కడికే తెలిసినట్లు మాట్లాడుతున్నాడు మొదటివాడు. ఎదురుగా ఓ ఓల్డ్ స్టూడెంట్ వున్నాడనీ ... వాడి రోజుల్లో ఎన్నెన్ని వింతలో జరిగేవనీ వాడికేం తెలుసు పూర్ ఫెలో...చిన్నగా నవ్వుకున్నాను.

"కాని వీడుమాత్రం వెంచర్ (సాహసం) చెయ్యలేదేంటి ?" రెండోవాడు అంటున్నాడు.

"నిజమేరా...వీడూ జీనియస్సే అనుకో... లేకపోతే లవ్‌లెటర్ చేతికిచ్చిన మగాడు ఎవడ్రా...పైగా యిది లవ్‌లెటర్ అని ముఖం మీదే చెప్పేశాడంట..."

"దానికి బాబీ యేమందో తెల్సా...చదువుతాను...తర్వాత కనిపించండి అందిరా"

"నీకెలా తెలుసురోయ్ .."

"నాకు తెలీకపోవటం ఏమిటిరా ... ఆరోజు చింటూగాడి ప్రక్కన నేనూ వున్నాను కదరా"

# సరికొత్త ప్రేమ కథ

"హౌ బ్రేవ్ షి యీజ్... (ఎంత ధైర్యం ఆమెకు)..."

ఇంతలో బస్ వచ్చింది...కుర్రవాళ్లిద్దరూ ఆడవాళ్లు వున్నచోటుకి పరుగెత్తారు.

ఆ తరవాత జిలానీ అసలు కథ చెప్పటం ప్రారంభించాడు.

"మొన్న ఈమధ్య కాలేజీ ఎలక్షన్లు అయ్యాయికదండీ...చింటూ ఫ్రెండ్ ఒకతను జాయింట్ సెక్రటరీగా పోటీ చేశాడట. పోలింగ్ రోజున బాబీ ఓటు వెయ్యటానికి వెళ్తోందట ... గుమ్మం దగ్గర ఆ పేసి మీ ఓటు మావాడికే వెయ్యాలన్నాడట చింటూ ... బాబీ మాట్లాడకుండా వెళ్లిపోతుంటే చెయ్యి అడ్డంపెట్టి ప్లీజ్ ఓటు వేస్తాననండీ అన్నాడట ... ఆ అమ్మాయి నవ్వేస్తూ చేయి ప్రక్కకు తీసి తప్పు అలా బలవంతం చెయ్యకూడదు అని వెళ్లిపోయిందట...అంతే ఆ మాటతో అయిసు అయిపోయినట్లున్నాడు మర్నాడు లవ్‌లెటరు రాసి చేతికి అందించాడట ... మరి దాని సంగతి ఏమయిందో ఏమిటో" అన్నాడు

"ఆ చింటూనే అడక్కపోయావా" అన్నాను అనాలోచితంగా.

"నిన్న యిక్కడికివస్తే అడిగానండి ... యింకా రిప్లయ్ రాలేదు అన్నాడు"

"మరి రిప్లయ్ ఎప్పుడు యిస్తానందో తెలుసుకోలేదా మన చింటూ మహాశయుడు"

"నిన్నసాయంత్రం మళ్లీ అడిగాడంట ... యింకా ఆ వుత్తరం చూడలేదు అందట..."

"చచ్చాంపో ... యిదేదో పెద్ద మున్సిపల్ ఆఫీస్‌లాగేవుంది"

* * *

మర్నాడు యథాప్రకారం పదిగంటలకల్లా బుక్ షాపు చేరుకున్నాను. అప్పటికే ఆ అమ్మాయి అక్కడ ప్రత్యక్షమైవుంది. పచ్చిరానీ పద్ధతిలో వోణీ వేసుకుంది. అంచేత వెంటనే పోల్చుకోలేకపోయాను.


ఎవరో అనుకుని – "ఏం జిలానీ బాగున్నావా" అంటూ షాప్‌లోకి వెళ్ళి వెనక్కు తిరిగి చూస్తును కదా ఆ అమ్మాయి బాబీయే. కాస్త మొహమాటపడ్డాను. చిరుమందహాసంతో నావైపే చూస్తోంది. అంత యిదిగా పట్టిపట్టి ఎందుకు చూస్తుందో నాకు అర్ధంకాలేదు. సుమారు నేనుకూడా అలాగే చూస్తున్నాను కాబోలు కొస్త సిగ్గుపడి తలవంచుకుంది.

ఈసారి పిల్లరూపం నన్ను బాగా ఆకట్టుకుంది. కొంటతీసి ప్రేమిస్తున్నానా అనిపించింది. మరుక్షణం అలాంటి ఆలోచనవచ్చినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను.

ఒరే నిరుద్యోగీ నీకూ ఆపిల్లకీ సరిగ్గా ఏడేళ్లు తేడా వుంటుంది... నువ్వేమో తినికూర్చునే నిరుద్యోగివి ... నీపొట్టే నువ్వు పోషించుకోలేని బడుద్ధాయివి ... నీకు ప్రేమ ఏమిటిరా... అదీకాక నాకు తెలీక అడుగుతాను ఈ అయిదేళ్లబట్టీ లేని ప్రేమ వున్నట్టుండి యిప్పుడు ఎలా పుట్టుకొచ్చిందిరా అని నిలదీశాడు ఆత్మగాడు. అంతే గప్‌చిప్ అయిపోయాను. ఆమె వెళ్లిపోయింది. మళ్లీ ఆపిల్ల వైపుచూస్తే ఒట్టు.

జీలానీని ఏమీ అడగలేదు. కాని జిలానీయే చెప్పటం మొదలు పెట్టాడు. "ఇందాక మీరు రాకముందు చింటూ వచ్చాడు ... మీయడ్రస్ కావాలి యిస్తారా అని అడిగింది. వెంటనే వ్రాసిచ్చాడు... ఎందుకని అడిగితే... ఏ విషయం మీకు వుత్తరం వ్రాస్తాను అంది నిజంగా ఆ అమ్మాయికి ఎంత ధైర్యమండి" జిలానీ కళ్లింతచేసి చూస్తూ చెప్పాకు

(49 వ పేజీ చూడండి)



గుజరాత్‌లో ఎన్నికలు జరిపించమని కోరుతూ నిరాహారదీక్ష చేసిన శ్రీ మొరార్జీ దేశాయ్, ఆ దీక్షను విజయోత్సవంతో విరమిస్తున్నప్పుడు ఆయనని అభినందిస్తున్న శ్రీ కామరాజ్, శ్రీ జై ప్రకాశ్‌లు.

# సరికొత్త ప్రేమ కథ

(44 వ పేజీ తరువాయి)

పోతున్నాడు నిజమే వింత ధైర్యం అనుకుని నవ్వేసి వూరుకున్నాను

ఆ రాత్రంతా ఆ పూర్వాశి గురించీ .. ఆ చింటూగాడు వ్రాసిన ప్రేమలేఖ గురించే నా ఆలోచన ఏమైనాసరే ఆ అమ్మాయితో పరిచయం సంపాదించి ఆ ప్రేమకథ అంతేమిటో చూడాలని నిశ్చయించు న్నాను ఈ నిరుద్యోగి పర్వంలో యిదొక అజ్ఞాత వాసం అని అఘోరించు అని తిడ్తూ నిద్రపోయాడు ఆత్మగాడు

ఆ తెల్లవారుజామునే పరిచయం చేసుకోటానికి తగిన ప్లాన్ తయారుచేసి పెట్టుకున్నాను పొదయాన్నే లేచి వున్నబట్టల్లో కాస్త మంచిబట్టలు పైకితీసి యిస్త్రీచేసి షూరీ వేసుకున్నాను ముస్తాబై వచ్చేసరికి బుక్‌షాప్ మూసివుంది ఆపద్బాంధవుడిలా చక్రవర్తి కనిపించాడు. ఇదీ ఒకందుకు మంచిదే అనిపించింది

ఆ పరిసర ప్రాంతాలన్నీ చూశాను. ఆ అమ్మాయి వున్నజాడ కనిపించలేదు

కాస్సేపు అక్కడే తచ్చాడి నీడగా వుందని లైబ్రరీ టెరస్ క్రిందకి చేరాం

యథాప్రకారంగా నాచూపు ఎదురుగావున్న బస్‌స్టాండ్ మీదకు వెళ్ళింది అంతే అక్కడే ఆగిపోయింది. ఇంకెవరు, ఎందరో కుర్రాళ్ల స్వప్నసుందరి సాక్షాత్కరించి వుంది అక్కడ

"గురూ పదోనెంబరుబస్ వెళ్ళి ఎంత సేపయ్యిందంటావ్'' వున్నట్టుండి అడిగాను

"యిప్పుడెకదగురూ వెళ్ళింది. ఓ నిముషం అయివుంటుంది ''అన్నాడు చక్రవర్తి.

మరో పదినిముషాల వరకూ యూనివర్శిటీ వైపు వెళ్లే బస్ రాదని నాకు తెలుసు ఆ పదినిముషాల్లో పరిచయం సంపాదించు కోటం పెద్ద కష్టం కాదనిపించింది

"చూడు మిత్రమా నేనిప్పుడే వస్తాను. . అంతవరకూ కదలకుండా యిక్కడే నిలబడు '' అన్నాను

"ఏమి గురూ నీ కంగారు చూస్తుంటే ఎక్కడో పడిపోయేటట్లున్నావ్ అసలేం జరిగిందో చెప్పు'' అన్నడు హాస్యధోరణిలో

"ఏమీలేదు కాని . ఆ బస్‌స్టాప్‌లో ఒక అమ్మాయి వుంది చూశావా''

"ఉ ''

'ఆ అమ్మాయితో మాట్లాడి వచ్చేస్తాను '' అన్నాను ఆత్రంగా

"అమ్మాయి మాత్రం అదిరిందిగురూ''

కళ్ళప్పగించి చూస్తున్నాడు చక్రవర్తి

"నీకు పుణ్యం వుంటుంది కాని ... యిప్పుడేమీ గొడవ చెయ్యకు కథ మంచి పట్టులో వుంది యిటు చూడు మావైపు చూడనట్లు నిలబడు ఓ–కె'' అన్నాను మెట్లు దిగుతూ

"బెస్ట్ ఆఫ్ లక్ గురూ '' అన్నాడు చక్రవర్తి నీరసంగా అతని బాధేమిటో నేను వూహించలేక పోలేదు

ధైర్యంచేసి వెళ్తున్నానేగాని ఎందుకో కాళ్లు వణుకుతున్నట్లూ, గుండె దడదడ లాడుతున్నట్లూ అనిపించింది వెనక్కు తగ్గితే బాగుండదని (చక్రవర్తి దృష్టిలో చులకనవుతానని) తెగించి ముందుకు నడిచాను

అదృష్టంకొద్దీ బస్‌స్టాప్‌లో ఆ అమ్మాయి మరో ఆవిడ వున్నారు ఆ వున్న ముసలావిడ కూడా దూరంగా నిలబడింది

దగ్గరకి వెళ్లి చిన్నగా దగ్గాను నావైపు తిరిగిచూసింది ఆ అమ్మాయి వెంటనే ఆమె ముఖం మీద ఓ చిరునవ్వు కనిపించింది అది చూశాక కాస్త హుషారు పుట్టుకొచ్చింది నాలో

"ఎక్స్‌క్యూజ్‌మీ''అన్నానుధైర్యంచేస్తూ.

ఏమిటన్నట్లు చూసింది నా వైపు. ఫర్వాలేదు నవ్వు ముఖంతోనే

"మీతో కొంచెం మాట్లాడాలి '' ఆమాటలన్నాక తప్పటడుగు వేశానేమో అనిపించింది

"ఏమిటో చెప్పండి '' ముఖంమీద చిరునవ్వు దూరమయ్యింది కాస్త రెండడుగులు దగ్గరికి వచ్చాయి

"మీరు యూనివర్సిటీకే నా వెళ్తున్నారు '' మాట మార్చటం తప్పనిసరి అయ్యింది

"లేదు , యింటికి వెళ్తున్నాను .''

దురుసుగా వచ్చింది సమాధానం

"యిల్లంటే ''

"సెంచరీ క్లబ్ వరకూ వెళ్లాలి . .'

మాటల్లో మార్పులేదు

"మీరు ఏంచదువుతన్నారు ''

"బి ఎస్‌సి '' ఒదే విసురు

"ఏ గ్రూప్ '' చెప్పింది విసుక్కుంటూ

"ఈరోజు కాలేజీకి సెలవనుకుంటాను ''


'ఉ' అంది రెండడుగులు వెనక్కువేస్తూ.

ఆపైన ఏం మాట్లాడాలో అర్థంకాలేదు మీ పేరేమిటి అని అడుగుదామనుకున్నాను కాని అవకాశం యివ్వలేదు ( ఇంకా వుంది )



చేంద్రమండ్ల శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీశైలంలో శ్రీ మల్లికార్జునుని దేవాలయాన్ని దర్శించినప్పటి చిత్రం వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మ నందీశ్వరుని శృంగాల మధ్యనుండి శ్రీ మల్లికార్జునుని దర్శిస్తున్న దృశ్యం

# సరికొత్తప్రేమకథ "రాధ"



"నా గురించి చాలా అడిగి తెల్సుకున్నారు కదా.. మరిమీ గురించి ఏమీ చెప్ప లేదే" ఈసారి మాటలు చాలా సౌమ్యంగానే వున్నాయి

ఫర్వాలేదు తెలివిగానే అడిగింది.

"అయామ్‌సారీ .. మాటల్లో పరిచయం మాటే మర్చిపోయాను...నాపేరు...అయిదు సంవత్సరాలు చదువు వెలగబెట్టి ఓ మూడు నెలల్నుంచి నిరుద్యోగి అనే రోషసివి పోషిస్తున్న ఓ డాక్టర్ని ... " అన్నాను తమాషాగా.

"వా...ట్...మీరు డాక్టరా..." ఆశ్చర్య పడింది.

"ఏ...డాక్టర్‌లా కనిపించటంలేదా ... "

"అబ్బె అదికాదండీ ... మిమ్మల్నిచూసి ఏ బి ఏ. స్టూడెంటో అనుకున్నాను"

"యింకానయం ... ఏ మెట్రిక్యులేటో అనుకోలేదు"

నా నవ్వుతో శ్రుతి కలిపింది

"ఇంతకీ మీ పేరేమిటో చెప్పలేదు..." వుండబట్టలేక అడిగేశాను

"మాధురి..." అంది తియ్యగా.

"స్వీట్‌గావుంది .. ",

" ఏమిటి ... "

"మీ పేరు..."

*(గతసంచిక తరువాయి)*

"అంతే కదా. ." బుగ్గలు సొట్టపడేలా ఎంతో అందంగా నవ్వింది

" మీరు బి. ఎస్‌సి. చదవటానికి కారణం" ఏదొకటి మాట్లాడటం మంచిదనిపించింది.

"ఏముంది ... ఎమ్ బి బి ఎస్. కి సీట్ దొరక్కపోవటమే"

"మీకు సీట్ రాకపోవటం ఏమిటి . . తప్పకుండా వస్తుంది"

"ఓ రెండుసార్లు ఎంట్రెన్స్‌కి వెళ్లాను కాని సీట్ రాలేదు"

"ఈ సారికూడా ప్రయత్నించండి సీట్ తప్పకుండా వస్తుంది"

"సీట్ మాట దేముడెరుగు కాని మిమ్మల్ని చూస్తుంటే జాలి వేస్తుంది"

వున్నట్టుండి ఆమె అలా అనటంతో వులిక్కిపడ్డాను.

"ఎందుకని..." అన్నాను ఆమె దైర్యానికి ఆశ్చర్యపోతూ

"యింత చదువూ చదివి మీరే వీధులు పట్టుకు తిరుగుతుంటే యింక మా గతి ఎలా వుంటుందో వూహించండి" అంది ఎత్తిపొడుపుగా

" బాగా చెప్పారు ... నిజానికి మీరు చదువులు పూర్తి చేసేసరికి కిళ్ళీ కొట్టులకి బదులు వీధికి ఓ పది క్లినిక్‌లు వెలుస్తాయి" అన్నాను.

"అలా అయితే ఫర్వాలేదు .. అప్పుడు కిళ్ళీ కొట్లూ నడుపుకోవచ్చు ... క్లినిక్కూ నడుపుకోవచ్చు..." అంది

అప్పుడు తెలిసింది ఆ పిల్ల ఎంత పెద్ద మొండి ఘటమో.

పది నిముషాలయిపోయింది. ఇక ఏ నిముషంలోనైనా బస్‌గాడు వూడిపడే ప్రమాదం వుంది

అంతలో ఆ అమ్మాయే అడిగింది — 'అన్నట్టు మీ రేదో మాట్లాడా లన్నారు కదూ . . చెప్పండి" అని.

ఆ పిల్లకి దైర్యం ఎక్కువో ... వాగుడు ఎక్కువో తేల్చుకోలేక పోయాను వెంటనే.

"ఆ . బాగా గుర్తుచేశారు . చూడండి మీ కాలేజీలో చింటూ అనే అబ్బాయి ఒకడున్నాడు కదూ–" అన్నాను.

"అవును .. వున్నాడు..." చూపుల్లో అనుమానం తొంగిచూస్తోంది

"అబ్బే ఏమీ లేదు–ఈ మధ్య ఆ కుర్ర వాడు మీకేదో ప్రేమలేఖ వ్రాసాడని వినికిడి. " మాటలు తేల్చేశాను.

ఎవరో పరాయి ఆడపిల్లని అలా అడిగే అధికారం నా కెక్కడది అన్న ఆలోచన రాగానే కాస్త వుక్కిరిబిక్కిరి అయ్యాను.

షటప్ యిటీజ్ నన్ ఆఫ్ యువర్ బిజినెస్ అని ఆ అమ్మాయి అనివుంటే నా పరువంతా ఏమవునో ఆ క్షణం వూహించలేక పోయాను.

కాని అలా జరగలేదు

"ఆ విషయం మీకెలా తెలిసింది" కఠినంగా వుంది గొంతుక

"అందరూ అనుకుంటుంటే వింటమే.. " నాన్చేశాను.

"యింతకీ మీరు అడగదల్చుకుంది ఏమిటో సూటిగా అడుగుతారా"

ఈసారి కళ్ళల్లో ఎర్ర జీర కనిపించింది.

ఇక లాభం లేదు వ్యవహారం ముదురు తుంది అనుకున్నాను.

"ఆ అబ్బాయికి మీ సమాధానం ఏమిటో తెల్సుకుందామని ... "

"ఏ...అతనికి మీరు ఏజెంటా..." చాలా పదునుగా వున్నాయి మాటలు.

"కాదు..."

"మరి..."

"నిజానికి అతనెవరో నాకు తెలీదు ... మనిషిని చూడటం తప్పించి..."

"అయితే ఈ గొడవలన్నీ మీకెందుకు ." యింకా ఏదో అనాలనుకుంది కాని నా పెద్దరికానికి కాస్త గౌరవం యిస్తున్నట్లు అక్కడితో ఆగిపోయింది.

# సరికొత్త ప్రేమ కథ

"అడిగారు కాబట్టి, అసలు విషయం చెప్పేస్తున్నాను . కాస్త ఓపికగా - వినండి" అన్నాను చిన్నబుచ్చుకుంటూ

"త్వరగా చెప్పండి బస్ వచ్చే టైమ్ అయ్యింది" అంది చిరాకుపడుతూ.

"చూడండి ఆ లైబ్రరీ దగ్గర నిలబడ్డ వ్యక్తి నా స్నేహితుడు. అసలు పేరు చక్రవర్తి ...అప్పుడప్పుడూ కథలు వ్రాస్తుంటాడు"

"ఎవరూ...ఆయనే" ఆశ్చర్యంగా చూసి, ఎందుకో చిన్నగా నవ్వింది.

"అవును ఆయనే...ఈమధ్య మీ చింటూ కథ వినటం జరిగింది ..దాన్ని ఆధారంగా చేసుకుని ఒక కథ వ్రాయటం మొదలు పెట్టాడు. కాని ఏంలాభం సగంలోనే ఆగిపోయింది" అన్నాను.

"ఏ ఎందుకని ... " ముఖం అదోకలా పెట్టింది.

"ఆ చింటూ వ్రాసిన వుత్తరానికి మీరు జవాబేమీ యివ్వలేదుగా...అందుకని"

"అయితే మీకు యింకోపని లేదన్నమాట ...యిలా రోడ్డునపోయే ఆడపిల్లలందరితో మాట్లాడటం, వాళ్లు చెప్పిందంతా విని కథలు వ్రాసేయటం యిదేనన్నమాట మీరు చేసే ఘనకార్యం..." ఆవేశపడింది.

"పొరపడుతున్నారు—చక్రవర్తి మీగురించి కథ వ్రాయటంలేదు ... కేవలం ఈ సంఘటన్ని ఆధారంగా తీసుకుని వ్రాస్తున్నాడు..." సర్ది చెప్పటానికి ప్రయత్నించాను

"అయితే నా పర్సనల్ మేటర్స్ లో యిన్వాల్వ్ అవటందేనికి..."

ఆ తెగింపుకి ఆశ్చర్యపడ్డాను. ఇంకో ఆడపిల్ల అయితే అంత బహిరంగంగా, బస్ స్టాప్‌లో ముక్కూ మొఖం తెలియని అగంతకుడితో అంతసేపు మాట్లాడటమే ?

బాప్రే ఆంధ్రదేశం చాలా అడ్వాన్స్ అయ్యిందిగుమా ఆడపిల్లల విషయంలో. అన్నాడు ఆత్మగాడు.

"ఏమీలేదు కథ కాస్త నేచురల్ గా వుంటుందని..."

మాధురి కళ్లు దించుకొని క్షణకాలం ఏదో ఆలోచిస్తూ వుండిపోయింది.

"మీ వ్యక్తిగత విషయాల్లో కలగజేసుకున్నందుకు ఏమీ అనుకోకండి ... మీకు యిష్టంలేకపోతే చెప్పొద్దు" అన్నాను.

"నోనో అలాంటిదేమీలేదు ... అందరూ చూస్తుండగానే అతను ఆ లెటర్ యిచ్చాడు. నేనూ అంతే ఓపెన్‌గానే యిదను అడిగి తీసుకున్నాను ... అందుకే ఈ విషయాలు మీ వరకూ వచ్చాయి ... యికపోతే నాకు కథలు వ్రాయటం అంటే ——— అసలు యిదంతా చేసే ఒక కథగా వ్రాద్దా


డా పి వి కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశ యంత్రాలతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్

టి బి రోడ్, తెనాలి. ఫోన్ : 700

దేహపుష్టికి ఆరోగ్యానికి

కుండిత శ్రీగోపాలాచార్యుల వారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు, 17.

కేశవర్ధిని

దీడుగైన, నిగనిగలాడు సిల్కువలె మెత్తని శిరోజములకు || సుందరమైన, సువాసన గల శిరోజములకు కేశవర్ధిని షాంపూ

కేశవర్ధిని ప్రొడక్ట్సు

ఆర్కాట్ రోడ్, మద్రాసు-600087









మనుకున్నాను ... యింతలో మీ స్నేహితుడే మొదలుపెట్టి నాకా్రశమ తగ్గించాడు .. ఆయనకి నా దాంక్స్ అని చెప్పండి". . చిన్న నవ్వు "యిప్పుడు మీకేం కావాలో అడగండి" అంది హుషారుగా

తెల బోయాను. ఏమిటీపిల్ల రోజారమ ణిలా అన్నివేషాలు వేసేస్తోంది కొంపతీసి ఓ చిన్నతరహా నటీమణి కాదుకదా ?

"మీరు అతడికి ఏం రిప్లయ్ యిస్తున్నారో చెప్తే చాలు .." ఆ గొడవ అక్కడితో వదిలిపోతే చాలనిపించింది

"వుండండి" అంటూ పుస్తకంలోంచి ఓ కాగితంతీసి అందించింది.

"ఏమిటది ?"

"చదవండి .. చింటూకి నేనిచ్చిన రిప్లయ్ ." అంది నవ్వేస్తూ

బస్‌స్టాప్‌లో యిద్దరు ముగ్గురు చేరారు అప్పటికి మరో అయిదు నిముషాలయ్యింది కాని బస్ యింకా రాలేదు దేముడు దయ తలచి బస్సుగాడిని ఎక్కడో పేసి వుంటాడు. లేదా ఆ బస్‌గాడికీ ఈ బస్‌గాడికి కయ్యం పెట్టివుంటాడు అనుకున్నాను.

ఆ వుత్తరం యింగ్లీషులోవుంది. టూకీగా తెలుగులో దాని సారాంశం యిది–

ప్రియమైన స్నేహితుడా,

నీ వుత్తరం చూశాను కృతజ్ఞతలు. నీప్రేమని నేను కాదనాలేను కాని అది నీవను




# సరికొత్త ప్రేమ కథ

కున్నట్టు కాకుండా యింకో విధంగా స్వీకరి స్తున్నాను ఈ మూడింటిలో ఏదొకటి నువ్వే ఎన్నుకుని అది భాయ్యంచేసి నాకు తెలియజేయి – అక్కగానో – చెల్లెలిగానో – స్నేహితురాలిగానో – ఎందుకని అడుగుతా వేమో. నువ్వూ నేనూ ప్రక్క ప్రక్కన నిలబడితే అందరూ ఏమనుకుంటారో తెలుసా అన్నాచెల్లెళ్ళనో... అక్కాతమ్ముళ్ళనో అను కుంటారు మనయిద్దరి ముఖాలికీ అంత దగ్గరి పోలికలున్నాయి అందుచేత పిచ్చి పిచ్చిగా వూహించి మనసుపాడుచేసుకోక ఎప్ప టిలా స్నేహంగావుంటూ సర్దాగా మాటాడు ఈ విషయాన్ని నువ్వు అందరికీ చెప్పినాసరే చెప్పకపోయినాసరే ఫర్వాలేదు . కేవలం నా సమాధానం రహస్యంగా అందజేయాలని వుత్తరాన్ని నీ చిరునామాకు పోస్టు చేస్తున్నాను ఆ తరువాత నీ యిష్టం. ఎలాచేసుకున్నాసరే. వుంటాను స్నేహితురాలు.

మాధురి.

అనివుంది

"వండర్‌ఫుల్... అద్భుతంగా వ్రాశారు" అన్నాను నెమ్మదిగా.

"అందులో వండర్ ఏమీలేదు .. చాలా మామూలుగా వ్రాశాను"

"లేదులేదు యిందులో లిటరరీ ఎక్స్ ప్రెషన్‌వుంది... నాకు నచ్చింది" అన్నాను మెచ్చుకుంటూ

"థాంక్సు... అయితే ఈ వుత్తరంతో మీస్నేహితుడు వ్రాస్తున్న కథ పూర్తవు తుందా" అని అని అడిగింది

"చాలా విక్కట్టైన ప్రశ్నే అడిగారు..."

"ఎందుకని ."

"ఇప్పటివరకూ కద బాగానే నడిచింది అనుకోండి...కాని మీ వుత్తరం చూశాక ముగింపు ఏంచెయ్యాలో అర్థంకావటంలేదు... పాపం భగ్నప్రేమికుడు ఆ చింటూ ఏం అఘాయిత్యం చేస్తాడో ఏమిటో" అనాలోచి తంగా అనేశాను.

చిన్నగా నవ్వి... "పోనీ నేనొకలా చెప్తాను అలా చెయ్యకూడదూ" అంది ఏమిపెట్టించు కోనట్టు.

"నేను చెయ్యటానికేముంది... మా చక్రవర్తికి చెప్తాను... ఏమిటో చెప్పండి" అన్నాను.

"మీ హీరోయిన్ యింకెవరినో ప్రేమించి నట్లు వ్రాయమనండి" అంది సిగ్గుపడూ.

"బాగుందండీ మీరు చెప్పేది . ఆకొత్త హీరోగారు హఠాత్తుగా ఆకాశంనుండి వూడి పడాలిప్పుడు" అన్నాను పరిహాసంగా.

"మీరేమి అనుకోనంటే ఒకటి చెప్తాను.." ఆమె ఎందుకంత గంభీరంగా మాట్లాడుతుందో అర్థంకాలేదు.

"తొందరగా చెప్పండి.. అవతల బస్ వచ్చేస్తోంది" అన్నాను దూరంగా కనిపించిన బస్సుగాడిని చూస్తుంటే వళ్ళు మండి పోయింది.

"కొత్త హీరోగారు ఆకాశంలోంచివూడి పడక్కర్లేదు ఎదురుగావున్నాడు అనిచెప్పండి" అంది మొహమాటపడూ– "మీరచయిత గార్నే హీరో చేస్తే పోలేదూ..." ఆమె చెప్తూనేవుంది.

"ఏమిటి మీరంటుంది" బస్సుమలుపు తిరుగుతోంది.

"నిజానికి మీ హీరొయిన్ అతడ్నే ఆరాధి స్తోంది. యిప్పుడు వాళ్ళిద్దరినీ ఒకటి చేయ టం తప్ప విడివి మరోమార్గంలేదని చెప్పండి చక్రవర్తిగారితో ." అంది

"అంటే ..అంటే...మీరనేదే నాకు అర్థం కాలేదు"

"చూడండి బస్ వచ్చేసింది నేను వెళ్ళా మరి.. మిగతా కథ రేప్రొద్దుట చెప్పుదుం దాం పదింటికల్లా వచ్చేస్తారు కదూ రేపు నేను కాలేజీకి వెళ్లను మీ కోసం వెయిట్ చేస్తుంటాను యిక్కడే . ఈ బస్‌స్టాప్‌లోనే" వెళ్ళి బస్సెక్కింది మాధురి

అచేతనంగా అక్కడే నిలబడిపోయాను.

బస్ వెళ్ళిపోటం, చక్రవర్తి దగ్గరకు రావటం–ఏమిటిగురూ ఏమయ్యింది అంటూ భుజంపట్టి వూపటం-అప్పుడే నా అనేవాడికి తెలివి రావటం జరిగింది

* * *

ఆ రాత్రంతా మెదడు మొద్దుబారినట్లు తయారయ్యింది ఏమి ఆలోచిద్దామన్నా అంతా పిచ్చిగానే వుంది. ఆత్మగాడు వూరుకో లేదు నిలదీసాడు అసలు ఆ పిల్లతో ఎందుకు మాట్లాడినట్లు ప్రేమిస్తున్నావా ఆరాదిస్తున్నావా . వాంఛిస్తున్నావా ... సంబరం చేద్దామనుకుంటున్నావా ... ఛత్ .. నీ వుద్దేశ్యం ఏమిటిరా అయినా నాకు తెలీక అడుగుతాను. ఆ పిల్లమీద నీ కన్ను ఎలా

పడిందిరాబాబూ . ముక్కుపచ్చలారని పిల్ల... నీ కథల పొలిటెక్స్‌తో బెదరగొట్టేయటం ఏమన్నా భావ్యంగా వుందా ... కొంపతీసి చక్రవర్తిని లవ్ చేసిందనుకో ... అప్పుడేం చేస్తావ్ ... కాదంటావా ... నువ్వు పెట్టి పూలవిరా ... యినేమీ ఆలోచించకుండా ... బస్సు స్టాప్ అని చూడకుండా పెళ్లి పలకరించావు...ఏమయ్యింది కథ అడ్డం తిరిగింది. యిప్పుడు తెలిసింది కదా ఆ పిల్ల ఆంతర్యం ఏమిటో ... ఆవిడగారు చక్రవర్తి గాడ్ని ప్రేమిస్తోందట ... ఆరాధిస్తోందట. వాడ్ని హీరో చేస్తే పోలేదూ అంది. అంతకంటే వేరే అవమానం ఏముందిరా నీకు...నా మాట విని ఈ పాడు ఆలోచనలు మానుకో ... ఆ పిల్లని మర్చిపో—' అన్నాడు.

'సారీ బ్రదర్ కథ అడ్డం తిరిగింది ... ఇలా జరుగుతుందనుకుంటే ఆ పిల్లతో నేనసలు మాట్లాడకపోదును—సణుక్కుంటూ నిద్రలోకి జారుకున్నాను

మర్నాటికి మాధురిని మర్చిపోయాననే చెప్పాలి ఆ పిల్ల స్వభావం కాస్తో కూస్తో తెలిసిపోయింది కాబట్టి ఆ విషయాన్ని తేలికగా తీసుకోవచ్చనిపించింది. మామూలు నిరుద్యోగి రూపంలో పదిగంటల ప్రాంతంలో బుక్ సెంటర్ చేరుకున్నాను

వెళ్ళగానే — "మీకోసం బాబీ వచ్చింది" అన్నాడు జిలానీ.

అదిరిపడ్డాను.

"మీరు ఎవరిగురించి మాట్లాడుతున్నారు" కాస్త సీరియస్‌గా అని వుంటాను.

జిలానీ నవ్వు ఆపేశాడు "అదేనండీ ...



బాబీ అంటారు చూడండి...ఆ అమ్మాయే" అన్నాడు

"ఎందుకట ."

"ఎందుకో తెలీదుకాని ... పదినిముషాల్లో వస్తే టెన్ నెంబరు బస్‌స్టాప్‌కి రమ్మని చెప్పమంది ఆ అమ్మాయి"

జిలానీతో ఏమీ మాట్లాడాలనిపించలేదు.

కథ లేనిపోని మలుపులు తిరుగుతోన్నట్లనిపించింది.

వెళ్లాలా వద్దా అని క్షణకాలం సందేహించాను

మెదడుగాడు మౌనం వహించటంతో కాళ్ళు స్వేచ్ఛా జీవులయ్యాయి

బస్సు స్టాప్‌లో మాధురి వుంది. మరో పదిమంది వున్నారు. అందులో కొన్ని తెల్సున్న ముఖాలుకూడా వున్నాయి. మళ్ళీ ఓ ఆలోచన. పలకరించాలా వద్దా అని. నేనొక నిర్ణయానికి వచ్చేలోపలే మాధురి నన్ను చూసేసింది. చిన్నగా నవ్వింది

తప్పలేదు బస్ స్టాప్ దగ్గరకి వెళ్ళాను.


"మీకోసం పావుగంటనుంచి వెయిట్ చేస్తున్నాను" అంది ఇంగ్లీషులో

"అయామ్ సారీ ... కాస్త లేటయ్యింది" అన్నాను సభ్యత కోసం.

"మీకేమీ అభ్యంతరం లేకపోతే ఆ హోటల్‌కివెళ్ళి మాట్లాడుకుందాం" అంది

మళ్ళీ సందిగ్ధావస్థలో పడ్డాను.

నేను ఎంతకీ జవాబివ్వక పోవటంతో — "రండి ..." అంది దారితీస్తూ




అనుసరించటం నా వంతయ్యింది.

నాయర్ ఫామిలీరూమ్ చూపించాడు. మాధురి లోపలికి వెళ్ళింది. ఆమెకు ఎదురుగా కూర్చున్నాను

"ఇప్పుడు చెప్పండి.. కథ నేను చెప్పినట్లో పూర్తిచేశారా" అంది చిరునవ్వుతో.

"ఏమోనండి చక్రవర్తి ఏం చేశాడో మరి ... మీరు చెప్పిందంతా చెప్పాను" అన్నాను యిబ్బంధిగా

కిల కిలా నవ్వింది మాధురి. అందులో హేళనవుంది.

'ఎందుకు నవ్వుతున్నారు" అన్నాను అనాలోచితంగా

"మీ చక్రవర్తి కథలు వ్రాయటం ఏమిటా అని ..."

"భలేవారే ... చక్రవర్తి ఎంత మంచి కథలు వ్రాస్తాడో మీకేం తెల్సు..."

"ఇక ఈ అబద్ధాలు కట్టి పెడ్తే సంతోషిస్తాం ..." అంది

"నిజంగా...నామాట నమ్మండి" అన్నాను ముభావంగా

"నా దగ్గిర దాస్తారెందుకు చెప్పండి. నాకంతా తెలుసు .. ఆ చక్రవర్తిని అడ్డం పెట్టుకుని మీరు ఈ నాటకం ఆడుతున్నారు .. యిప్పటివరకూ జరిగిన కథకి కారకులు మీరు... వ్రాస్తున్నదికూడా మీరే" ఆ మాటల్లో కోపం లేదు కాని ఒక రకమైన అధికారం వుంది.

"నేనా ... రామ ... రామ ... నేను కథలు వ్రాయటం ఏమిటండీ ..." కాస్త గట్టిగా నవ్వేశాను.

"చూడండీ మీరు కథలే కాదు నవలలు కూడా వ్రాస్తారనీ ... మీ పెన్ నేమ్ రాధ అనీ నాకెప్పుడో తెలుసు ..జిలానీ చెప్పాడు... అంతే కాదు ఆ చక్రవర్తి మీ ఆప్త మిత్రుడనీ నా కోసం అతన్ని అడ్డం పెట్టుకుని ఈ అబద్ధం ఆడారనీ ... నేను అతన్ని ప్రేమిస్తున్నాననగానే మీ మనస్సు మనసులో లేదనీ..." యింకా చెప్తూనే వుంది

"అయితే మీకు అసలు కథంతా తెలుసన్నమాట..." అన్నాను గంభీరంగా.

ఈసారి కథ అడ్డం తిరగటం మానేసి అష్ట వంకరలు తిరిగిపోయిం దనిపించింది.

"అంతేకాదు మీరన్నా మీ కథలన్నా నాకు చాలా యిష్టం..." చాలా నెమ్మదిగా అంది

SEALED PACKING: 38 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

SEL-TEX®
SELTEX
• ఎగ్జిమా
• చర్మపు దురదలు
• పొక్కులు
• పలిపగుళ్ళు
• మొటిమలు
తామరగజ్జి ఆయింట్‌మెంట్
PHARMA-MEDICO (INDIA) PVT. LTD.
BOMBAY-60-NB
ఏజెంట్లు: (1) సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, భావనారాయణవీధి, విజయవాడ—1, (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్), కందస్వామిరోడ్, సుల్తాన్‌బజార్, హైదరాబాదు ఆం.ప్ర.

మీకు సంతానం లేదా?



ఆపరేషన, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి – 2.

# సరికొత్త ప్రేమ కథ

నేను మాట్లాడలేదు. థాంక్స్ చెప్పాలన్న వూహే రాలేదు.

"నిన్న మీకు ఒకటి చెప్పాను గుర్తుందా"

"ఏమిటది" వులిక్కిపడి తలెత్తి చూశాను.

"అదే మీ కథకి ముగింపు ఎలా వుండాలో ..." అంది మొహమాటపడుతూ.

"ఊ. " అన్నాను ముభావంగా.

"ఇప్పుడుమనకథ అలాగే ముగించండి..." అంది కళ్ళలోకి ఆప్యాయంగా చూస్తూ.

"అంటె .." కాస్త కంగారుపడ్డాను.

"అబ్బ! యింతకంటే నేనేమీ చెప్పలేను బాబు" అంది బుంగమూతి పెడుతూ.

వున్నఫళంగా అక్కడనుంచి లేచి పారిపోవా లనిపించింది.

"ప్లీజ్ ఆ సంగతి మర్చిపోండి...యింకే మైనా మాట్లాడండి" అన్నాను.

చురుకుగా చూసింది. ఆ చూపులో ఏదో లోపం వుంది. అది కోపమో అనుమానమో అర్థంకాలేదు.

"కథ యింతవరకూ నడిపించి యిప్పుడు మర్చిపోమంటున్నారా...ఏం మగారండీ మీరు. మీకు యిదేమైనా న్యాయంగా వుందా" అంది చనువుగా.

ఎదురుపెట్టి చదరంగం ఆడటమంటే యిదే అనిపించింది

"మీరేమంటే అనుకోండి కాని నా నిర్ణయం మారదు" అంది ధీమాగా.

"ఏమిటండది " అంతకంతకూ నా మాటల్లో నీరసం ఎక్కువైపోతోంది

"ఈరోజే మా నాన్నగారితో మాట్లాడేస్తాను. " అంది

"ఈ కథ గురించి మీ నాన్నగారితో మాట్లాడటం దేనికండీ ." నాకు నవ్వాలనిపించింది. కాని మాధురి నవ్వలేదు

"కథ గురించికాదు ,మన పెళ్ళిగురించి" అంది గంభీరంగా

నా నోట్లో వెలక్కాయ పడింది

"మీకు ప్రేమకథలు వ్రాయటం ఒక్కటే తెలుసు ... ప్రేమించటం రాదని ఈరోజే తెల్సింది" అంది యింగ్లీష్‌లో నిష్ఠూరంగా

"వెయిట్ ఏ మినిట్ ... నా కథలంటే యిష్టమన్నారు బాగానే వుంది కాని చక్రవర్తి నాకంటే బాగుంటాడు మరి " అన్నాను చొరవతీసుకుంటూ.

"చక్రవర్తి...చక్రవర్తి ... చక్రవర్తి ... ఆ పిల్లాడి వూసెత్తకుండా వుండలేరా" మరీ చిన్నపిల్ల అయిపోయింది మాధురి. "ఇంకోసారి అతడి పేరెత్తారంటే వూరుకునేదిలేదు ఆ...బుంగమూతి వాడూనూ..." అంది రుసరుసలాడుతూ.

నేను నవ్వేశాను.

"ఎందుకు నవ్వుతున్నారు" అంది విసురుగా.

"అహా! నాముందే నా స్నేహితుడ్ని వెక్కిరిస్తుంటేను."

"నేనేమీ వెక్కిరించటంలేదు ... అతడలా వుండడా ఏమిటి .." కోపం తగ్గలేదు

"పోనీ మీ కంటికి నేనెలా వుంటానో చెప్పండి..."

"ఏమో నాకు తెలీదు..."

"అంత తెలీకుండానే ఆరాధిస్తున్నారా..."

క్షణకాలం మౌనం వహించింది.

"ఈ జన్మలో పెళ్లంటూ చేసుకుంటే మిమ్మల్నే చేసుకోవాలని నిర్ణయించుకున్నాను" అంది.

"ఒకవేళ నేను వప్పుకోకపోతే..."

"ఆ పని మీవల్ల కాదని నాకు తెలుసు"

మళ్ళీ అదేచూపు—ఎదుటి మగాడ్ని చిత్తు చేసేచూపు అదేనవ్వు—ఎలాంటి మనసునైనా కట్టిపారేసే నవ్వు.

"అంతా బాగానే వుంది మరి ఆ చింటూ సంగతి ఏమిటి" అన్నాను

"అబ్బ! మళ్ళీ అదేగోడవా మీకు పుణ్యం వుంటుందికాని ఆ విషయం మర్చిపోండి ప్లీజ్" అంది

"అదికాదు మీరు నన్ను ప్రేమిస్తున్నట్లూ పెళ్ళి చేసుకోబోతున్నట్లూ ఆ చింటూకి తెలిసిందనుకోండి నామీద పగబట్టి స్నేహితుల్ని తీసుకుని తన్నటానికి వచ్చాడనుకోండి నిజంగానే నా బుర్ర బద్దలు కొట్టాడనుకోండి అప్పుడేంచేస్తారు "

"అలా జరగటానికి వీల్లేదు. ."

"అహా! ఒకవేళ అలాజరిగిందనుకోండి..."

"మీతోపాటే నేనూ చస్తాను సరేనా .."

అంది చాలా కోపంగా

వరేయ్ మాధురి మామూలురకం మనిషి కాదురా ..వట్టి మొండిఘటంఅని మనసులోనే అనుకుని నన్నునేను అభినందించుకున్నాను.

"ఇంకోవిషయం . నేను నిరుద్యోగిని ఒకరికిపెట్టలేను . . ఒకరిమీద ఆధారపడలేను అంచేత మీరు "

మధ్యలోనే అందుకుంది.

"మీకు అక్కర్లేనిది ఏదీనాకు వద్దు... మీరు తినగా మిగిలితే తింటాను లేకపోతే లేదు. ఇక మీ అనుమానాలన్నీ తీ రి పోయేనా" అంది.

"హుర్రే" అంటూ ఆప్యాయంగా ఆమె చేతిని చేతిలోకి తీసుకున్నాను.

ధైర్యంగా నవ్వుతూ నాకళ్ళల్లోకి చూసింది.

"నన్నెందుకింత అదృష్టవంతుడ్ని చేస్తున్నావో నాకు అర్థంకావటంలేదు" అన్నాను.

"భలేవారే... నేను చేయగలిగిం ఏమిటి... మీరే మీ కథంతా వ్రాసుకున్నారు...పోతే ముగింపు ఎలావుండాలో చెప్పారంతే" అని నా చేతిని సుతారంగా ముద్దుపెట్టుకుంది. ఇక ముందుకథంతా అందరికీ తెలిసిందే!!!


శ్రమజీవుల బట్టలకు...




శ్రమపడి పనిచేసే

డిటర్జంట్ బిళ్ళ

సోలార్

సోలార్ డిటర్జంట్ బిళ్ళ అద్భుతమైన SC3 కలది..ఎంత పాదుకొని పోయిన మురికినైనా పొలద్రోలుతుంది. కాలర్లు, కఫ్‌ల మీద అంటుకుని విడపకుండా వున్న మురికి పటాపంచలై పోతుంది. మురికిని ఉతికి వెయ్యండి, అత్యంత శక్తిగల సోలార్‌తో ఉతకండి. మీ డబ్బుకు అమూల్యమైన విలువ పొందండి.

సోలార్ ఏమాత్రం వదలని మురికిని వదిలిస్తుంది

హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SOLAR.3A-140 TL